# శ్రీ షిరిడి సాయిబాబా తొమ్మిది వారాల వ్రతము , పూజ విధానం
## ఓం సాయి రామ్
## పరిచయం

మహాకాలుని పుణ్యక్షేత్రమైన ఉజ్జయిని నగరంలో నిషాజాని జన్మించినారు . నిషాజాని గారి అసలు పేరు నితాజాని . బంధు మిత్రులు ఆమెను నిషా అని సంభోదిస్తూ వచ్చారు .ఆధ్యాత్మిక వాతావరణంలో ఆమె బాల్యం గడిచినది ఆమె భావనలు ఆధ్యాత్మిక దృక్పదంలో సాగింది దేవుడు ఒక్కడే అన్న సాయి మంత్రం ,ఆమె మనస్సులోని ఆత్మ విశ్వాసం ,సహప్రానులపై కారుణ్యం అనేక బాధలు సెగల మధ్య పరస్పర సహాసం ఐకమత్యం మానవతా విలువలు మున్నగునవి ఆమెను చిన్నప్పటినుండి ప్రభావితం చేసాయి. పరమాత్మను ప్రేమించాలంటే మానవుడు తన సంసార బందములను పరిత్యజించడం అవసరం లేదని ఆమె యొక్క దృడ విశ్వాసం. సంసార సాగరంలో మానవుడు తన యొక్క అత్మను ,బుద్ధిని ,మనస్సును ,సంపదను తన శక్త్యనుసారంగా సమర్పించ వచ్చును . ప్రస్తుతం నిషాజానీ గారు ఒక ఉపాధ్యాయినిగా ఉద్యోగం చేయుచున్నారు . శ్రీ సాయిబాబా యొక్క అనుగ్రహంతో వీరు రచించిన గుజరాతి పుస్తకం 2000 సం||లో ముద్రించబడినది .హిందీ అనువాదం తీవ్ర అవసరం గుర్తించి 2002 సంవత్సరంలో హిందీ అనువాద పుస్తకం వెలువడినది.

భగవత్స్వరూపమైన సాయినాధుని మహత్యమును తమ జీవితంలలో భక్తుల హృదయాలలో మెదులాలని తన స్వానుభవమును ఇతరులతో పంచుకొని వీటి ద్వార సాయినాధును ,మహిమను ఖ్యతిని ప్రపంచ నలుమూలల వ్యపించాలనే ఆశయంతో "సాయి భవాని " "దత్త భవాని" ని ప్రేమతోను , శ్రద్దతోను , భక్తితోను ధ్యానం చేయాలని రచయిత యొక్క ముఖ్య ఉద్దేశం .ప్రారంభంలో ఈ పుస్తకం ఉచితంగా భక్తులకు వితరణ చేయబడినది .ఈ 9 గురువారంల వ్రతములు ఆచరించు సాయిభక్తులు సుఖ శాంతులతో ఆయురారోగ్య అష్ట ఐశ్వర్యములతో దేదీప్యమానంగా జీవిస్తారు . ఈ పుస్తకం భక్తులందరికి ఉచితంగా ఇవ్వాలంటే ముద్రణ ఖర్చు పెరుగుతుంది ఇది మా శక్తికి ఆతితం కావున ఈ పుస్తకానికి కనీస ధర నిర్ణయించ బడినది .

ఈ పుస్తకం ముద్రించడానికి ముఖ్య కారణం కలియుగంలో సాయిబాబా భక్తిని ప్రతి ఇంటికి ప్రవహించ చేయడానికి సాయిబాబా మహత్యం తెలియ చేయడానికి సాయి భక్తిని పెంపొందించడానికి ప్రపంచంలోని భక్తులందరు సుఖంగా జీవించాలని, సాయి భక్తులుగా మాభావన , కర్తవ్యం.......

## సాయిబాబా అందరిని కాపాడు గాకా

సాయిబాబా! సర్వ మానవులతో సహా నాకు వరం ప్రసాదించుము ,
అలా సంభవించడంతో నాకు ప్రాప్తం కానిదేది ఉండబోదు అలాగే సర్వ మానవాళీకిని,

ఈ ఆధునిక భారత దేశంలో అగ్రగణ్యులైన మహాత్ములలో ఒకరైన సాయిబాబా షిరిడి స్థలంలో 60 సంవత్సరంలు జీవించారు . ఆ షిరిడి ప్రదేశం ఒక పుణ్య క్షేత్రంగా , ఒక గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా ఎదిగింది . తనయొక్క అత్యాకర్షక , ఆధ్యాత్మిక అయస్కాంతం అనే ప్రజ్వరిల్లు జ్యోతితోనే సాయిబాబా అనేక భక్తులను తనవైపుకు మళ్ళించాడు , ఈ నాటికీ సాయిబాబా ఒక చలనాత్మకామైనా ధార్మిక శక్తి అనేది భక్తుల ఆవాహన ఆధ్యాత్మిక జీవనానికై ప్రాపంచిక సుఖములకై అనేకానేక భక్తులు ఒక చలనాత్మకమైన ధార్మిక శక్తిగా సాయిబాబాను ఆవాహన చేసుకుంటున్నారు.

ఈ తొమ్మిది గురువారంల వ్రతము ఆచరించు భక్తుల యొక్క అనుభవములే సాయిబాబా యొక్క ఆధ్యాత్మిక ప్రతిభ , ఆ మహాత్ముడు ఎన్నో సంవత్సరాలకు మునుపే నిర్యాణం చెందెను . మనకు సాయిబాబాపై గొప్ప ఆత్మ విశ్వాసం ఉన్నది .ఈ వ్రతం గుజరాత్ రాష్ట్రంలో అతి జనాదరణ పొందినది . మిగతా భాషలకు చెందిన సైభాక్తుల హితంకోరి ఈ పుస్తకం మరాటి ,తమిళం , కన్నడం మరియు ఆంగ్లంలో కూడా అనువదించి ముద్రించ బడినది .

ఈ రచనను తెలుగు భాషలో సరళంగా అనువదించడమనే గొప్ప వరమును మహా సదవకాశమును ప్రసాదించిన శ్రీ

సాయి భగవానుని పాదములకు హృదయపుర్వకముగా ప్రణమిల్లుచున్నాను . నా కుటుంబంపై శ్రీ షిరిడి సాయిబాబా చూపుతున్న కరుణకు మేము జీవితాంతం ఋణపడి ఉందుము . సాయినాధుని పాదపద్మములచే మాకు శరణం అందాలని పరమాత్ముని నిరంతం ప్రార్ధించుచున్నాను .

ఈ పూజకర్తవ్యమును నాకు అందించిన వారికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు

తెలుగు అనువాదకుడు

పసుపులేటి రామచంద్ర పాపయ్యనాయుడు .

## మూడు ముత్యాల తొలి పలుకులు

### షిరిడిలో వేప చెట్టు క్రింద ఒక పదహారేళ్ళ బాలునిగా సాయిబాబా తొలి సారిగా కనిపించినాడు

ఈ భూమిసే తన మాతగాను , ఆ పరమాత్మనే తన పితగాను స్వీకరించి ఈ లౌకిక జీవనంలో మునిగి యున్న జీవులకు మరియు బాధలను అనుభవించుచున్నా మానవ సముదాయమును ఉద్ధరించుటకై సాయిబాబా అవతరించాడు .

మహాత్ములకు కులమేది? మతమేది? హృదయములలో కరుణాభావములు ప్రవహించాలని , శాంతిని నెలకొల్పాలని మరియు సమస్త మానవాళిని ముక్తి మార్గములో తీసుక వెళ్ళాలన్నదే మహాత్ముల ధ్యేయము . ఈ కరుణామయుడు " దేవుడు ఒక్కడే " అని చాటి చెప్పి ఈ పరమ సత్యమును భక్తుల అనుభవంతో ఎరుగుటకు మార్గదర్శకుడయ్యెను , నీ పూర్వ జన్మ లోపముతో కూడినది , నీ భవిష్యత్తు అనిశ్చితం కనుక ఏ లోపము లేని నీ వర్తమాన కాలమును వృధా చేసుకోకు . " సాయిబాబా యొక్క దివ్య మంత్రములు ( ఆత్మ విశ్వాసం ) నిరంతర శ్రమ (పట్టుదల ) అనుననే సాయిబాబా యొక్క దివ్య మంత్రములు , ఇక మనిషి చేయాలన్నది ఏమనగా సాయిబాబా సంపూర్ణ భక్తి నిరంతరం స్మరించడమే!

తన దైవం పై ఏప్పుడైతే భక్తి స్థిరమైన విశ్వాసం , అనన్య భక్తి ఉండునో అప్పుడే భగవంతుడు అతని ప్రార్ధనలను మన్నించును . సాయిబాబా యొక్క " ధుని " లాగే సాయినాధునిపై భక్తి సహితం మన హృదయం లలో ఉజ్జ్వలంగా తేజోమంతం కావాలి , మనలోని " ఆత్మవాణి" ని వింటూ పరిమళ మకరందాన్ని ఆస్వాదించడానికై సాయినాధుని భక్తితో సేవించి పారవశ్యం చెందాలి .
" పరమాత్ముడా నీ అంతరాత్మలోనే స్థితుడై ఉండగా బాహ్య ప్రపంచంలో భగవంతుని అన్వేషించనేల అని సాయినాధుడు తన భక్తులను ప్రశ్నించి జ్ఞానోపదేశం చేసాడు . ఏ భక్తుడైతే సంపూర్ణ ఆత్మవిశ్వాసంతో సాయిబాబాకు శరణాగతుడగునో అతని సమస్త బాధలను ఆపదలను తొలగించి సంరక్షించును" దుఃఖ పరిస్థితులలో నీకు అండగా ఉండును . అని తన భక్తులకు అభయం ఇచ్చాడు , సాయిభక్తులు నిశ్చయముగా సాయి భగవానుని దర్శనమును కృప అనుభవించెదరు .

ఏ భక్తుడు తన సకల సంపదను , తన శరీరమును , తన ఆత్మను సాయినాధుని పాదములకు సమర్పించునో ఆ భక్తునికి శ్రీ సాయిబాబా సదా ఋణపడి ఉండును . భక్తులు తన భాధలనే బరువును ఆ కృపా కరుణ బాబా పై

మోపితే ఆ కరుణమయుడు ఆ భక్తుల కొరకై ఆ భాదలను తాను మోయుతు వాటిని కడతేర్చును . ఎప్పుడెప్పుడు ధర్మమునకు హాని సంభవించునో మరియు అధర్మము ప్రజలు చూచునో భగవంతుడు ఆయా సమయములందు తన కర్తవ్యపాలన కొరకై అనేక రకాల రూపములందు అవతరించును సత్పురుషుల రక్షణకుగాను , దుష్టులను శిక్షించడానికి గాను మరియు ధర్మమును నెలకొల్పుటకు గాను ఈ విశ్వంలో యుగ యుగాలందు పరమాత్ముడు అవతరించుచునే ఉండును . ఈ అవతారములలో శ్రీ షిరిడి సాయిబాబా అవతారమొకటి.

శ్రీ షిరిడి సాయిబాబా మీది భక్తి పరమ అయస్కాంతంలా కోట్లాది ప్రజలను ఆకర్షిస్తుంది . ఎవరికి తెలుసు సాయిబాబా యొక్క కులము , మతము ? సాయినాధుడు మహమ్మదీయుల పవిత్ర మత గ్రంధం ఖురాన్ లోని ఉపదేశములను అనర్గలంగా పాడెను . హిందూ వెదములోని శ్లోకములను సందర్భానుసారంగా వినిపించెను . తనద్వార హిందూ ముస్లింల మధ్య పరమ బాంధవ్యమును పెంపొందించాడు . సాయినాధుడు తన భక్తులకు వారి వారి ఇష్ట దైవముల స్వరూపంలోనే అధ్భుత దృష్టిని ప్రసాదించాడు. అతి అదృష్టవంతులైన భక్తులకు బాబా శ్రీకృష్ణుని గాను , శివుని గాను , శ్రీరామచంద్రునిగాను మరియు సాయినాధుని అవతారంగాను వారి స్వప్నములందు దర్శనమిచ్చి వారిని భక్తి పారవశ్యంలో ముంచాడు .

ఈ నాటికీ నిర్యాణం చెందిన ఎన్నో సంవత్సరముల తరువాతనూ సాయినాధుని పవిత్ర ఆత్మ సాయిబాబా భక్తులు తమ బాధలనుండి ఆ సాయినాధుని పవిత్ర ఆత్మయే తమను రక్షిస్తుందని ప్రత్యక్షానుభావం తో తెలుసుకుంటున్నారు . సాయినాధుడు తన జీవితంలో ఎన్ని మహాత్యములను గావించినాడో లెక్కపెట్టడానికి సాధ్యంకాదు . సాయినాధుని అయస్కాంతం లాంటి ఆధ్యాత్మిక శక్తి ఆయన భక్తులను ఆకర్షిస్తూనే ఉండును . ఎప్పుడైతే సాయి భక్తులు తమ నిరాశలను దుఃఖములను సాయినాధునికి విన్నవించుతూ ప్రార్దించేదరో అప్పుడు ఆ కరుణమయుడు ఆ దీనుల కన్నీటిని తుడుచును ఆ భక్తులు దుఃఖ పరిస్థితులలో సాయిబాబా కృపను అనుభవించెదరు .

## <u>దైవమే సాయిబాబా</u>

*ఏ భక్తుడైతే తన సంపూర్ణ విశ్వాసంతో సాయిబాబా పాదపద్మములందు శరణాగతుడై ఈ నవగురువారముల* **శ్రీ సాయి వ్రతమును** *ఆచరించునో అతని యొక్క సర్వ ప్రార్ధనలు , కోరికలు నిశ్చయముగా ఫలించునదే కాకా సకల విఘ్నములూ నివారించబడును .*

***శ్రీ సాయి కష్టనివారణ స్తోత్రం***

***ఓం***

***అవిఘ్నమస్తు***

***సాయినాధాయ నమః***

***ప్రధమం సాయినాధాయ నమః - ద్వితీయం ద్వారకామాయనే***
***తృతీయం తిర్ధరాజాయ - చతుర్ధం భాక్తవత్సాలే***
***పంచమం పరమార్ధాయ - షష్టించ షిరిడివాసనే***
***సప్తమం సద్గురునాధాయ - అష్టమం అనాధనాధనే***
***నవమం నిరాడంబరాయ - దశమం దత్తావతారమే***
***ఏతాని ధవనామాని త్రిసంధ్యపదే నిత్యం***

*సర్వ కష్ట భయోన్ముక్తో  సాయినాధగురు కృపా*

*( ఈ సాయినాధ కష్టనివారణ స్తోత్రం రోజుకు 3 సార్లు|| పర్యాయములు ఎవరు పటిస్తారో వారి సర్వ కష్టాలు తోలుగును )*

# *నవగురువార సాయిబాబా వ్రత ఆచరణ నియమాలు*

***-- ఏ భక్తుడైనా స్త్రీ పురుష వయస్సు భేదము లేకుండా ఈ వ్రతమును ఆచరించవచ్చును.***
***--ఏ కులము వారైనా సరే,ఏ మతము వారైనా సరే ఈ వ్రతము ఆచరించవచ్చును.***
***--ఈ వ్రతమును సంపూర్ణ ఆత్మ విశ్వాసంతో మరియు అత్యంత భక్తితోను ఆచరించినచో మహత్వ పూరితమైన ఫలము ప్రాప్తించును.***
***--ప్రార్ధనలు ఫలించాలంటే,కోర్కెలు తీరాలంటే భక్తి పూరితముగా సాయిభగవానుని ప్రార్ధించి గురువారం రోజున ఈ వ్రతమును ప్రారంభించాలి.***
***--ఉదయమైనను,సాయంత్ర సమయమైనను, ఈ పూజను ఆచరించవచ్చును.***
***ఒక పలకను సింహాసనముగా అమర్చి ఒక పసుపు వస్త్రమును దానిపై పఱచి,దానిపై సాయినాథుని పటమును గాని,విగ్రహమును గాని ప్రతిష్ఠించి సాయినాథుని నుదుటపై చందనం మరియు కుంకుమ తిలకం దిద్దాలి.పసుపు రంగు పూలమాలను గాని పసుపు రంగు పుష్పములను గాని సాయినాథునికి సమర్పించాలి. దీప స్థంభంలో సాయి జ్యోతిని వెలిగించి సాంబ్రాణి,అగరు ధూపములను సమర్పించి సాయిబాబా వ్రతగాథను భక్తితో(అధ్యయనం చేయాలి)చదువాలి.***
***ధ్యానం చేస్తూ సాయిబాబాను ప్రార్ధించాలి. హృదయపూర్వకంగా ప్రార్ధనలను,భక్తితో కోర్కెలను విన్నవించుకోవాలి. తరువాత సాయినాథునికి నైవేద్యమును సమర్పించాలి.పవిత్ర ఆహార రూపంలోనున్న చక్కెర గాని,మిఠాయిగాని, ఫలములుగాని,నైవేద్యముగా సమర్పించాలి.***
***వ్రతములో కూర్చున్న వారికి పవిత్ర ప్రసాదమును సమంగా పంచి భుజించాలి.***
***--పాలు గాని,కాఫీ గాని,టీ గాని,లేక మిఠాయిలను గాని,ఫలములను గాని ఆహారముగా సేవించో,లేక వ్రతమును ఆచరించు భక్తుడు ఒకే పూట మాత్రం (మధ్యాహ్న ం/రాత్రి) ఆహారము సేవించి వ్రతమునుఆచరించాలి. పూర్తిగా ఉపవాసం ఉండి గాని,లేదా ఆకలి కడుపుతో గాని ఈ వ్రతము ఆచరించరాదు.***
***--వీలైనచో 9 గురువారములు సాయి మందిరమునకు వెళ్ళి ప్రార్ధించాలి. సాయిబాబా మందిరము దగ్గరలో లేని పక్షంలో గృహంలోనే అత్యంత భక్తితో పూజను ఆచరించాలి.***
***--భక్తులు వేరే గ్రామానికి వెళ్ళిన,ఈ వ్రతమును కొనసాగించవచ్చును.***
***--ఈ తొమ్మిది గురువారము లలో స్త్రీలు మైల పడితే లేక ఏదో కారణం చేత గాని,పూజను ఆచరించనిచో,ఆ గురువారం వదిలివేయవచ్చును. ఈ వదిలివేయబడిన గురువారం లెక్కించరాదు. మరియు రాబోవు గురువారం ఈ పూజను ఆచరించి 9 గురువారములూ పూర్తి చేయాలి.***

ఉద్యాపన నియమాలు:-

--వ్రతము యధావిధిగ చేసి 9 వ గురువారంతో పూర్తి చెయ్యాలి.

--తొమ్మిదవ గురువారం 5 మంది బీదలకు అన్నదానం చెయ్యాలి(భక్తుని స్తోమతను బట్టి)
--ఈ వ్రతము యొక్క శక్తిని ప్రజలకు తెలియజేయడానికి సాయిబాబా వ్రతం పుస్తకములను (5లేక11లేక21) ఉచితంగా పంచిపెట్టాలి
--తొమ్మిదో గురువారం ఈ పుస్తకములను పూజ గృహమునందుంచి పూజించి ఇతరులకు పంచితే ,పుస్తకం ప్రసాదముగా అందుకొనే వారికి దైవానుగ్రహం లభించును.

**పైన చెప్పిన నియమాలతో ఈ వ్రతమును ఆచరించి ఈ దానములు గావించినచో సాయిబాబా కృపతో భక్తుని యొక్క కోర్కెలు, ప్రార్థనలు నెరవేరును.**

# సాయిబాబా వ్రతకథ

కోకిల అను సాధువైన స్త్రీ తన భర్త మహేష్ తో ఒక నగరంలో నివసిస్తోంది.పరస్పర ప్రేమానురాగాలతో, అన్యోన్యంగా వారు సంసారం సాగిస్తున్నారు.కాని,మహేష్ ది దెబ్బలాడు స్వభావం.మరియు అతని మాటలలో,భాషలో సభ్యత అను హద్దులే ఉండేవి కావు.ఇరుగు పొరుగు వాళ్ళకు మహేష్ స్వభావం చాలా ఇబ్బంది కరంగా ఉండేది.కాని కోకిల చాల శాంత స్వభావు రాలైన భక్తురాలు.అపారమైన విశ్వాసంతో ఆమె చాల సహనంతో అన్ని కష్టాలను సహిస్తూ వస్తూండేది.కాలక్రమంగా ఆమె భర్త యొక్క వ్యాపారం దెబ్బతినగా సంసారం సాగడమే కష్టంగ ఉండేది. కాని మహేష్ పొద్దస్తమానం ఇబ్బందులకు గురవుతూ చీటికి మాటికి భార్యతో పోట్లాడుతూ ఉండేవాడు. ఒక రోజు మధ్యాహ్నం ఒక సాధువు వారి గృహము ముందు నిలిచాడు.
ఆ సాధువు కోకిల వదనం చూసి,బియ్యం మరియు పప్పు భిక్షం అడుగుతూ, సాయిబాబా నిన్ను అనుగ్రహించుగాక అని కోకిలను దీవించాడు.కోకిల చాలా బాధపడుతూ ఈ జీవితంలో తనకు సంతోషమనేది రాయబడి లేదంటూ తన విషాద గాథను చెప్పుకుంది.
ఆ సాధువు ఆమెను సాయిబాబా వ్రతమును 9 గురువారములు ఆచరించమని ఉపదేశించినాడు.వ్రతము సమయమునందు పళ్ళు,పానీయములు లేక ఒక పూట ఆహారము మాత్రము భుజించాలని ఆదేశించాడు. సాధ్యమైతే సాయిబాబా మందిరానికి వెళ్ళి ప్రార్థించాలని లేదా గృహంలో సాయి పూజను ఆచరించి 9 గురువారములు తన శక్తి సామర్ధ్యాలకు అనుగుణంగా నిర్దేశించబడిన నియమాలను అనుసరించి బీదలకు అన్నదానం గావించి 5 మందికి లేక 11 మందికి శ్రీ సాయి వ్రత పుస్తకములను ఉచితంగా వితరణ గావించాలి.ఈ వ్రత ఆచరణ చాల మహత్వపూరితమైనది.మరియు కలియుగానికి చాల యుక్తమైనది.ఈ వ్రతము భక్తునియొక్క కోర్కెలను తీర్చును.కాని భక్తునికి సాయి పై ప్రగాఢ విశ్వాసం మరియు భక్తి ఉండాలి. ఏ భక్తుడైతే ఈ వ్రతమును నియమానుసారంగా భక్తిశ్రద్ధలతో ఆచరించునో అతని సమస్త కోరికలు,ప్రార్ధనలు సాఫల్యం గావించును.సాయిబాబా అనుగ్రహం లభించును అని సాధువు చెప్పెను.

కోకిల కూడా ఈ నవ గురువార వ్రతము ఆచరించాలన్న దీక్షను గైకొని నిర్దేశించబడిన సమయానుసారంగా బీద సాదలకు అన్నదానం గావించి సాయి వ్రత పుస్తకములను తొమ్మిదవ గురువారము ఉచితముగా వితరణ గావించి వ్రత దీక్షను పూర్తిగావించినది. అలా కొన్ని రోజులు గడిచిన పిమ్మట ఆమె కష్టాలన్నీ మాయమైనవి. గృహంలో సుఖము,శాంతి వెలిసినవి. మహేష్ యొక్క కలహ స్వభావము శాశ్వతంగా అంతరించినది. అతని వ్యాపారము కొనసాగినది. వారి జీవనం వృద్ధి చెందినది. మరియు ఆనందముతో జీవనం కొనసాగించడం మొదలు పెట్టారు.

ఒక దినం సూరత్ నుండి కోకిల యొక్క బావ,అతని భార్య, కోకిల ఇంటికి విచ్చేశారు. వారు తమ పిల్లలు చదువులో బాగా వెనుక పడ్డారనియు, పరీక్షలలో ఉత్తీర్ణులు కాలేదనియు వాపోయారు. కోకిల వారికి 9 గురువారముల సాయిబాబా వ్రతమును గూర్చి వివరించినది. ఆత్మ విశ్వాసం మరియు సహనంతో సాయిబాబాను ప్రార్థించినచో వారి పిల్లల

చదువులలో ప్రగతి చూపునని వారికి సలహా ఇచ్చినది.కోకిల యొక్క బావ భార్య, వారికి వ్రతము యొక్క వివరణలు చెప్పమంది.

(Rules for observing Sai vrat) సాయి వ్రతం చేయుటకు నియమాలు
కోకిల చెప్పింది--- తొమ్మిది గురువారములు ఫలములు,పానీయములు తీసుకొని గాని,ఒక సారి మాత్రము ఆహారం తీసుకొని గాని ఉండాలి.తొమ్మిది గురువారములు సాయి మందిరములో సాయినాథుని దర్శనం చేసుకోవాలి.
ఏ భక్తుడైనా స్త్రీ పురుష వయస్సు భేదము లేకుండా ఈ వ్రతమును ఆచరించవచ్చును.
ఏ కులము వారైనా సరే,ఏ మతము వారైనా సరే ఈ వ్రతము ఆచరించవచ్చును.
ఈ వ్రతమును సంపూర్ణ ఆత్మవిశ్వాసంతో మరియు అత్యంత భక్తితోను ఆచరించినచో మహత్వ పూరితమైన ఫలము ప్రాప్తించును.
ప్రార్ధనలు ఫలించాలంటే,కోర్కెలు తీరాలంటే భక్తి పూరితముగా సాయిభగవానుని ప్రార్ధించి గురువారం రోజున ఈ వ్రతమును ప్రారంభించాలి.
ఉదయమైనను,సాయంత్ర సమయమైనను, ఈ పూజను ఆచరించవచ్చును.
ఒక పలకను సింహాసనముగా అమర్చి ఒక పసుపు వస్త్రమును దానిపై పఱచి,దానిపై సాయినాథుని పటమును గాని,విగ్రహమును గాని ప్రతిష్ఠించి సాయినాథుని నుదుటపై చందనం మరియు కుంకుమ తిలకం దిద్దాలి.పసుపు రంగు పూలమాలను గాని పసుపు రంగు పుష్పములను గాని సాయినాథునికి సమర్పించాలి.
దీప స్థంభంలో సాయి జ్యోతిని వెలిగించి సాంబ్రాణి,అగరు ధూపములను సమర్పించి సాయిబాబా వ్రతగాథను భక్తితో(అధ్యయనం చేయాలి)చదువాలి.
ధ్యానం చేస్తూ సాయిబాబాను ప్రార్ధించాలి. హృదయపూర్వకంగా ప్రార్ధనలను,భక్తితో కోర్కెలను విన్నవించుకోవాలి.
తరువాత సాయినాథునికి నైవేద్యమును సమర్పించాలి.పవిత్ర ఆహార రూపంలోనున్న చక్కెర గాని,మిఠాయిగాని, ఫలములుగాని,నైవేద్యముగా సమర్పించాలి.
వ్రతములో కూర్చున్నవారికి పవిత్ర ప్రసాదమును సమంగా పంచి భుజించాలి.
పాలు గాని,కాఫీ గాని,టీ గాని,లేక మిఠాయిలను గాని,ఫలములను గాని ఆహారముగా సేవించో,లేక వ్రతమును ఆచరించు భక్తుడు ఒకే పూట మాత్రం
(మధ్యాహ్నం/రాత్రి) ఆహారము సేవించి వ్రతమునుఆచరించాలి. పూర్తిగా ఉపవాసం ఉండి గాని,లేదా ఆకలి కడుపుతో గాని ఈ వ్రతము ఆచరించరాదు.
వీలైనచో 9 గురువారములు సాయి మందిరమునకు వెళ్ళి ప్రార్ధించాలి. సాయిబాబా మందిరము దగ్గరలో లేని పక్షంలో గృహంలోనే అత్యంత భక్తితో పూజను ఆచరించాలి.
భక్తులు వేరే గ్రామానికి వెళ్ళిన,ఈ వ్రతమును కొనసాగించవచ్చును.
ఈ తొమ్మిది గురువారము లలో స్త్రీలు మైల పడితే లేక ఏదో కారణం చేత గాని,పూజను ఆచరించనిచో,ఆ గురువారం వదిలివేయవచ్చును. ఈ వదిలివేయబడిన గురువారం లెక్కించరాదు. మరియు రాబోవు గురువారం ఈ పూజను ఆచరించి 9 గురువారములూ పూర్తి చేయాలి.

(Miracles)మహిమలు
పై విధముగా సాయివ్రతం చేయాలని కోకిల వారికి వివరించింది. కొన్ని దినముల తరువాత సూరతలో ఉన్న కోకిల అక్కా బావల నుండి కోకిలకు ఉత్తరంవచ్చింది. ఆమె పిల్లలు సాయి వ్రతమును ప్రారంభించినారనియు, పిల్లలు బాగా చదువుతున్నారనియు,తాము సహితం వ్రతము ఆచరించి సాయి వ్రతం పుస్తకములను ఉచితంగా పంచినామని ఆ ఉత్తరం ద్వారా తెలియజేశారు. ఈ వ్రతం ఆచరించడం ద్వారా ఆమె స్నేహితురాలు యొక్క కుమార్తెకు ఒక చక్కని అబ్బాయితో వివాహం నిశ్చయమైనదనియు, పక్కింటి ఆమె నగల పెట్టె కనపడకపోగా ,వారు సాయివ్రతం ఆచరించిన 2 నెలలకు పోగొట్టుకున్న నగల పెట్టెను ఎవరో ఆగంతకుడు వారికి పంపాడని ఆ ఉత్తరం ద్వారా తెలియజేసింది. ఇంత అద్భుతమైన అనుభవాలను ఉత్తరం ద్వారా కోకిలకు తెలియజేసింది.కోకిల సాయి భగవానుని శక్తిని , సాయివ్రత మహిమను తెలుసుకొనినది. దీనితో సాయినాథుని మీదున్న భక్తి మరీ గాఢమైనది. ఓ సాయినాథా! మమ్ము దీవించుము. మా పై నీ కరుణ,కృపను జూపుము.

## సాయిబాబా వ్రతం యొక్క అద్భుత ప్రయోజనములు

### మోకాలి నొప్పి అద్భుతముగా నయమైనది
### (నిషా జాని గారి అనుభవం )

తన కున్న రోగం ఏదైనా కానీ ఆభక్తుడు సంకటంతో , నిరాశతో కడకు సాయి పాదములందు శరణాగతుడై సాయి అని ప్రార్ధించుతే ఆ బాధలు తొలగిపోతాయి . ఆ రోగం నుండి కోలుకోనును.

నేను మోకాళ్ళనేప్పితో తీవ్రంగా బాధపడుతుండేదాన్ని కొన్ని దినముల క్రితం నా కాలు విరిగింది . శస్త్రచికిత్స అవసరముందని వైద్యుడు సలహా ఇచ్చాడు . కాని నేను వద్దన్నాను . కొన్ని రోజుల తరువాత నేను కోలుకున్నాను . ఆకస్మికంగా నొప్పి మల్లీ మొదలైనది ఒక్కవారం మొత్తం ఒక్క అడుగు వేయడానికి కూడా వీలు కాలేదు . సెలవురోజులో మా కుటుంబ సభ్యులందరూ షిరిడి పయనానికి రాజస్తాన్ పయనానికి ఏర్పాటు చేసారు . వారి వెంట వెళ్లాలన్న యోచన కూడా చేయడం సాధ్యం కాలేని స్థితిలో నేనున్నాను. నా కాళ్ల బాధ తీవ్రతతో నా దుస్థితిని చెప్పుకొని చాల దుఃఖించి నా జీవితంలో ఇకముందెన్నడు నయంకాదన్న భావంతో కృశించి పోయాను . కాని నాకు సాయినాధునిపై నమకం ,భక్తి ఎక్కువ ఇంతకు ముందే ఎన్నో సార్లు ఉపవాసంతో ప్రార్ధించాను. కాని నిర్దేషించబడిన నియమాలు పాటించలేదు . పరిచయస్తులోకరు నవగురువారంల సాయివ్రత మహిమను నాకు తెలియ పరిచారు . నేను ఆ వ్రతమును ఆచరించాలన్న కోరిక నాకు కలిగినది . ఎలాగు ధైర్యం తెచ్చుకొని నా స్కూటర్ మీద సాయి మందిరానికి వెళ్లను. నేను శిరిడిని దర్శించాలని రాజస్తాన్ కు పయనించాలనియు నా కాళ్ల బాధ అతి తీవ్రంగా ఉండబట్టి ఇదేలా సాధ్యమనియు ఈ సాయి మందిరం నుండి బయట అడుగు పెట్టగానే నా మోకాళ్ళ నొప్పి నయమయిందంటే నేను తొమ్మిది గురువారాల సాయి వ్రతమును ఆచరించుదునని ప్రతిజ్ఞ చేసి సాయి కరుణామయుని భక్తిపూర్వకంగా ప్రార్దించాను .

నా జీవితంలో అటువంటి అద్భుతమైన మహత్యమును ఎప్పుడు అనుభవించలేదు . నేనెప్పుడు సాయి మందిరం నుండి బయటికి అడుగు పెట్టగానే నా మోకాలి నొప్పి బాధ అత్యశ్చర్యకంగా అదృశ్యమైనది నా ఆనందానికి అంతులేకుండా పోయింది .నేను షిరిడి రాజస్తాన్ లకు వెళ్లను . ఎంతో దూరం నడిచాను , కొండలపైకి సైతం ఏ నొప్పి లేక సాయి నాధుని ఆశీర్వాదంతో నడిచాను .

### ఎస్.ఎస్.సి పరీక్షలలో మంచి శాతం మార్కులతో ఉత్తీర్ణురాలయ్యాను

హీతల్ అనే అమ్మాయి తన చదువు మీద ఆశక్తి చూపలేక ఎలాగో 9వ తరగతి అతికష్టం మీద పూర్తిచేసింది . తనకు జ్ఞాపకశక్తి చాల వరకు తగ్గిపోయిందని చెబుతూ ఉండేది . హీతల్ తల్లితండ్రులకు తమ కూతురు ఎలా పదవ తరగతి పూర్తిచేస్తుందోనని చాలా బాధపడేవారు . క్వార్టర్లీ పరిక్షలోను అన్ని సబ్జక్టులలో తప్పింది . కొందరు శ్రేయోభిలాషులు 9 గురువారముల సాయి వ్రతం చేయమని సలహా ఇచ్చారు . ఆ విధంగానే హీతల్ సాయి వ్రతము ఆచరించి ఆ దీక్షను భక్తి శ్రద్దలతో పూర్తి చేసింది . ఈ వ్రతంకాగానే క్రమంగా హీతల్ యొక్క జ్ఞాపక శక్తి వృద్ధి అయినది . మొదట ఫిర్యాదు చేసిన పంతులందరు హీతల్ ను అభినందించసాగారు. సాయి నాధుని కృప వల్ల హీతల్ పదవ తరగతిలో 75% ఉత్తిర్ణురాలై 11వ తరగతి లో సైన్స్ గ్రూప్ లో చేరినది .

## గడ్డనయమైనది

ప్రీతి చెవుల్లో తీవ్రమైన నొప్పి ప్రారంభమైనది చాలావరకు వినికిడి శక్తిని సైతం తగ్గిపోతుంది . ఇ. ఎన్. టి నిపుణుల పరిశోదనాభి నయంతో చెవుల లోపలి బాగంలో ఒక పెద్ద గడ్డ పెరుగుతుందని శస్త్ర చికిత్స అనివార్యమనియు బైయోప్సి తీయించి ఆ రోగం పేరు కూడా చెప్పి ఆపరేషన్ కొరకు రోజు కూడా నిర్ణయించారు . ప్రీతి కుటుంబ సభ్యులు కలత పడ్డారు . కాని ప్రీతి మాత్రం కలత చెంద లేదు . తాను 9 గురువారముల సాయి వ్రతమును

ఆచరించి తీరాలని పట్టుపట్టి ఆపరేషన్ ను ముందుకు నేట్టుకుంది . బీదలకు అన్నదానము మరియు సాయిబాబా వ్రత మహిమ పుస్తకములు ఉచితముగా వితరణ గావించి భక్తి శ్రద్దలతో శ్రీ సాయి వ్రతమును పూర్తిచేసినది . తరువాత ఆమె ఆరోగ్యం కుదుటపడి ఆపరేషన్ అవసరం లేకుండా పోయింది .

## వివాహమైన 18 సంవత్సరాలకు శిశువును ప్రసవించి మాతృమూర్తియైన అద్భుతం

మహేంద్ర మరియు రేఖా బిడ్డలు లేని దంపతులు.బిడ్డలు లేని కారణంగా తన అత్తమామలతో అనేక విధములుగా అవమానపాలైనది రేఖ .ఎన్నో పైధ్యములు చేయించుకున్నధీ రేఖ కానీ మాతృమూర్తి కాలేక పోయినది.ఆ దంపతులు ఎంతోమంది జ్యోతిష్యులను సంప్రదించినా ఫలితం లేఖ పోయింది . రేఖా సర్కారీ ఉద్యోగం చేస్తుంది .ఒక రోజు రేఖా యొక్క సహాఉద్యోగి ఆమెకు సాయివ్రతం గురించి వివరించింది. రేఖ ఎంతో భక్తిశ్రద్దలతో నవగురువారాల సాయి వ్రతమును ఆచరించి బీదసాదులకు అన్నదానము మరియు సాయివ్రత మహిమ పుస్తకములను వితరణ గావించింది. అలా కొన్నిరోజులకు రేఖ గర్భము ధరించి ఒక పండంటి పాపకు జన్మనిచ్చినది.

## బదిలీ ఆజ్ఞ రద్దుచేయబడినది.

నీల ఒక కార్యాలయంలో పని చేస్తుంది. ఆమెకు అహ్మదాబాద్ నుండి కచ్ కు బదిలీ అయినది. నీల అమ్మగారు చాల కలత చెందింది క్రమంగా జబ్బులో పడింది ,బదిలీ ఆజ్ఞ రద్దుచేయమని ప్రార్దిస్తూ ఉన్నతాదికరులకు విన్నవించుకుంది, కాని ఇంకో పది రోజుల్లో ఆమె గాని బదిలీ అయిన చోటులో హాజరు కాని పక్షంలో ఆమెను పనిలోనుండి తీసివేయబడునని ఇంకో ఆర్డర్ వచ్చింది, అందుచేత అంతదూరం ఆ అమ్మాయిని ఒంటరిగా ఎలా పంపడం అని నీల అమ్మగారికి మరీ కంగారు ఎక్కువైనది , ఆ రోజు గురువారం నీల స్నేహితురాలు నందిత ఇంటికి వచ్చింది. నీల పరిస్థితులను గమనించి తొమ్మిది గురువారంల సాయి వ్రతం గురించి వివరించింది .ఆప్రకారమే నీల ఆ రోజే వ్రతం ఆరంబించింది , ఆమె యొక్క కచ్ బదిలి రద్దుచేయబడినదని ఆమెకు అహ్మదాబాద్ లోనే ఉన్న వేరొక శాఖకు బదిలిచేయబదినదనియు ఆశ్చర్యకరమైన ఒక ఉతరం నీలకు మూడవరోజు అందింది. ఈ సంఘటనతో సాయి పైన నీలకు మరింత విశ్వాసం భక్తి పెరిగింది .నీల దీక్షను పట్టుదలతో భక్తి విశ్వాసాలతో సాయి వ్రతం పూర్తిచేసి సైవ్రత పుస్తకములు ఉచితముగా పంపిణి చేసి సాయి భక్తిని ప్రచారం చేసినది.

## మరికొన్ని అద్భుతాలు

ఒక అందమైన , విద్యావంతుడైన వ్యక్తి ఒక ప్లీడరుగారి కార్యాలయంలో వృత్తి చేస్తున్నాడు. ఏదో కారణాల వల్ల అతనికి వివాహం కాలేక పోయింది . కానీ 9 గురువరముల సాయి వ్రతం ఆచరించగానే ఒక అందమైన, విద్యావంతురాలైన, సుగుణవంతురలైన,ఒక సంస్థలో వృత్తి చేస్తున్న అమ్మాయితో అతని వివాహం నిశ్చయింపబడినది .

**************************************************************************************************

ఒక వ్యపరస్తుడు తన వ్యాపారంలో అనేక సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది, మరియు అతని రాబడి క్రమంగా క్షీణించడం మొదలు పెట్టింది . అతను సాయి వ్రతం చేపట్టగానే అయన వ్యాపారం వృద్ధి చెందినది ,అతడు తన వ్యాపారంలో ఎంతో వృద్ధి సాధించి కోట్లు సంపాదించినాడు .

**************************************************************************************************

ఒక యువకుడు ఎమ్.కాం డిగ్రీ ఉన్న తనకు ఒక మంచి వృత్తి లబించలేదు . అతను తన తల్లి సైతం 9 గురువారముల సాయివ్రతం ఆచరించి నిర్దేశించబడిన విధముగా సాయివ్రతమును ఆచరించి సమస్త

నియమాలను పాటించిన పిమ్మట ఆ యువకునికి ఓ మంచి వృత్తి లభించింది .
****************************************************************************************************

ఒక కళాకారునికి తన సంపాదనతోనే తన కుటుంబాన్ని పూర్తిగా పోషిస్తున్నాడు .టి.వి.లో గాని సినిమా లో గాని మంచి పాత్రలు లభించక చాల కష్ట పడుతుండే వాడు .9 గురువారముల సాయివ్రతం ఆచరించి నిర్దేషించబడిన
విధముగా సాయివ్రతమును ఆచరించిన పిమ్మట టి.వి. లోను , సినిమాలోను మంచి పాత్రలు లభించి చాల అబివృద్ధి సాధించాడు.

---

# సాయి స్మరణం

నను దీవించు సాయి ! నను దీవించు సాయి!
నీ శిశువును దీవించుము సాయి !
నా మొఱలను వినుము
నాలో భక్తిని స్థిరపరుచుము
నను దీవించు సాయి ! నను దీవించు సాయి!

నా బాధలు తిర్చుము
ఆనందము నాలో చిలుకుము
నా పాపల ప్రార్ధన వినుము
నను దీవించు సాయి ! నను దీవించు సాయి!

సాయిరామే జీవనము సాయిరామే ప్రార్ధనము
సాయిరామే ఆనందము సాయిరామే కీర్తనము
సాయిరామే భాగ్యము సాయిరామే స్వర్గము
నను దీవించు సాయి ! నను దీవించు సాయి!

సాయిరామే తృప్తి
సాయిరామే శాంతి
సాయిరామే భగవంతుని అవతారము
సాయిరామే విశ్వము
సాయిరామే కరుణమూర్తి , సాయి రామే వివేక స్పూర్తి
నను దీవించు సాయి ! నను దీవించు సాయి!

సాయిరామే సత్ప్రవర్తన
సాయిరామే మోక్షం
సాయిరామే కర్తవ్యము

సాయిరామే  పరమ  సత్యము
నను దీవించు సాయి ! నను దీవించు సాయి!

సాయిరామే  ఏసుక్రీస్తు
సాయి రామే  హిందుమనుజుడు
సాయిరామే  ఇస్లాం  మతస్తుడు
నను దీవించు సాయి ! నను దీవించు సాయి!

సాయిరామే  బ్రహ్మ ,విష్ణు మహేశ్వరుడు
సాయిరామే  నిరాడంబరుడు , సాయిరామే మాతా పీతా గురు దేవుడు
సాయిరామే   ప్రాణ జీవుడు , సాయిరామే  ఆత్మారాముడు
నను దీవించు సాయి ! నను దీవించు సాయి!

****************************************************************************************************
****

## శ్రీ దత్తాత్రేయ ప్రాతః స్మరణమ్

శ్లో|| ప్రాతఃస్మరామి కరుణా పరుణాలయంత్వం
శ్రీ  దత్త మూర్త  వరదం  వరదండహస్తం |
సంతం నిజార్తి  శమనం దమనం వినీత
స్వాంతరతాఖిలమలం విమలం ప్రశాంతం ||
శ్లో|| ప్రాతర్భజామి  భజధిష్ట వరప్రదంతం
దత్తం ప్రసాద సదనం  వరహీదంతం |
కాంతం  ముదాత్రితనయం  భవవిమోక్ష హేతుం
సేతుం  వృషస్య  పరమం జగదాది  హేతం ||
శ్లో|| ప్రాతర్న మామి ప్రయతో ననూయా
పుత్రం స్వమిత్రం యమితో ననూయ|
భూయంని అప్తా స్తమిహర్తబంధుం
కారుణ్య  సింధుం  ప్రయమామి  భక్త్యా||
శ్లో|| లోకత్రయ  గురోర్యస్తూ  శోకత్రయ మిదం పదేత్
శ్రీ  దత్తాత్రేయ  దేవస్య  తన్య  సంసారఖిః  కుతః

---

# శ్రీ షిరిడి  వాస ద్వారకామాయి

పల్లవి : షిరిడి  వాస ద్వారకమాయి
నిను  వీదలేము ప్రభూ
బూటి  వాడలోనా రోజు కొక్క రీతి
సేవలందుకొనుచు  మమ్ము  మరచినావా
నీ కరుణ లేని జన్మ నిరుపయోగమయ్య
నీ మహిమ చూపి మమ్ముబ్రోవవయ్య
నీ దరహాసం ఒక్కసారి చాలు ఒక్కసారి చాలు  ప్రభూ ||షిరిడి||
యోగులలో నీవు అత్మయోగివయ్య
వేదాల సారం నేవే కదయ్యా
రాగాలలోని రాగం మమతానురాగం
భావాలలో భావం  అనుభవసారం
అని మాకు తెల్పి మంచి దారి చూపి  మమ్ము బ్రోచినావు  ప్రభూ ..||షిరిడి||

---

# సాయిరామ స్తోత్రమ్

శివం నిత్యమేకం విభుం  తారకాభం సుభకార  మకార మాన్యం ను  మాన్యం
మహేశం  కలేశం  సురేశం  పరేశం  నరేశం  నిరీశం  మహీశం ప్రపద్యే
విశుద్ధం  పరం సచ్చిదానంద  రూపం గుణధార మాధార హీనం పరేణ్యం
మహంతం నిభాంతం గుహాంతం  గుణాంతం సుభాంతం స్యయం  సాయిరామం  ప్రపద్యే ||

నిజే  మానస మందిరే  సన్నిదేహి ప్రసీద ప్రసీద  ప్రభో సాయినాధ
త్వమే వాసి  దైవం  పరం  యే యదేకం  సుచైతన్య   మేతత్త్వ  ధన్యం  నమస్తే ||
నమః  సచ్చిదానందరూపాయ  తస్మై  నమోదేవ  దేవాయ రామాయ తుభ్యం
నమో  భక్తి యుక్తాను  రుక్తాయ  తుభ్యం నమః  పుణ్యపుంజై కలబ్యాయ తుభ్యం

నమో వేద వేద్యాయ దాద్యాయ పుంసే నమః పుండరీకాయ తాక్షయ  తుభ్యం
నమో విశ్వ కర్తే  నమో విశ్వ హరేర్త  నమో విశ్వ భోక్తే  నమో విశ్వ ధాత్రే ||
నమో విశ్వ నేత్రే  నమో విశ్వ జైత్రే  విశ్వ పీత్రే  నమో విశ్వ త్రాకా
నమస్తే నమస్తే  సమస్త ప్రపంచ  ప్రమోచ  ప్రభోద  ప్రయాణ ప్రవీణ ||

పవిత్రం చరిత్రం  విచిత్రం త్విదీయం నరాయే స్మరం త్వస్వహం  సాయిరామ
భవంతం భావాతం  భరత్యో భజంతో  లభంతే  సదానంద  మానంద  రూపం ||
సపుణ్యాః సగన్యాఃశరణ్యో  మయాయం నరో వేద యోదేవ చూడామణిం త్వాం
సదాకారమేకం  చిదానంద  రూపం మనోతివాగతం పరం సాయిధామ||

సదా సాయి రామేతి  నామామృతం  తే సదా సాయి మానంద  నిష్యంద కందం
పిబంతం  నమంతం సుదంతం హసంతం  హానుమాంత మందర్బజే  తం  నితాంతం
కరీరం కళత్రం సుతం  బందువర్గం వయస్యం ధనం సత్య  భ్రుత్యం  భువంచ
సమస్తత్వ  మేవా  నమో  సాయి దేవా ప్రసీద ప్రసీద శ్రియం  శ్రేయే  సాత్వం

ప్రసీద  ప్రసీద  ప్రచండ  ప్రతాప  ప్రసీద  ప్రసీద  ప్రంచడారికాల
ప్రసీద ప్రసీద ప్రసన్న నుకంపన్ ప్రసీద ప్రసీద  ప్రభో సాయిరామ||
*********************************************************************************************

## సాయిబాబా చాలీసా

షిరిడి వాస సాయిప్రభో జగతికి మూలం నీవే ప్రభో
దత్త దిగంబర అవతారం - నీలో సృష్టికి  వ్యవహారం
త్రిమూర్తి రూపా ఓ సాయి కరుణించి కాపాడోయి
దరిశనమియ్యగ రావయ్యా -ముక్తి మార్గం చూపయా  || షిరిడి వాస ||
కఫినీ వస్త్రము ధరియించి - భుజముకు జోలి తగిలించి
నింబ వృక్షపు ఛాయలో - ఫకీరు వేషపు ధారణలో
కలియుగ ముందున వేలిసితివి - త్యాగం సహనం నేర్పితివి
షిరిడి గ్రామం నీ వాసం - భక్తుల మదిలో నీరూపం     || షిరిడి వాస ||
చాంద్ పాటిల్ ను కలుసుకొని  - అతని బాధలు తెలుసుకొని
గుఱ్ఱము జాడ తెలిపితివి - పాటిల్ బాధను తిర్చితివి
వెలిగించావు జ్యోతులను - నీ వుపయోగించి జలము
అచ్చెరువొందెను ఆ గ్రామం - చూసీ వింతైనా దృశ్యం      ||షిరిడి||
బాయిజా చేసెను నీసేవ - ప్రతిఫలమిచ్చావో దేవా
నీ ఆయువును బదులిచ్చి - తాత్యాను నీవు బ్రతికించి
పశు పక్షులను ప్రేమించి - ప్రేమతో వాటిని లాలించి
జీవులపైన మమకారం - చిత్రమయానీ వ్యవహారం
నీ ద్వారములో నిలిచితిని - నిన్నే నిత్యము కొలిచితిని
అభయమునిచ్చి బ్రోవుమయ్యా - ఓ షిరిడీశా దయామయా
ధన్యము ద్వారక ఓమాయీ - నీలో నిలిచెను శ్రీసాయి
నీ ధుని మంటల వేడిమికి - పాపము పోవును తాకిడికి
ప్రళయ కాలము ఆపితివి - భక్తుల నీవు బ్రోచితివి
చేసి మహామారీ నాశం - కాపాడి షిరిడి గ్రామం
అగ్ని హోత్రి శాస్త్రికి - లీలా మహాత్మ్యం చు
శ్యామాను బ్రతికించితివి - పాము విషము తొలిగించి
భక్త భీమాజీకి క్షయరోగం - నశించే అతని సహనం
ఊదీ వైద్యం చేసావు - వ్యాధిని మాయం చేసావు
కాకాజీకి ఓ సాయి - విఠల దర్శన మిచ్చితివి
దాముకిచ్చి సంతానం - కలిగించితివి సంతోషం ||షిరిడి||
కరుణా సింధూ కరుణించు - మాపై కరుణా కురిపించు

సర్వం నీకే అర్పితము - పెంచుము భక్తి భావమును
ముస్లిమనుకొని నిన్ను మేఘా - తెలిసుకొని అతని బాధ
దాల్చి శివశంకర రూపం - ఇచ్చావయ్య దర్శనము
డాక్టరుకు నీవు రామునిగా - బల్వంతకు శ్రీ దత్తునిగా
నిమోనుకరకు మారుతిగా - చిదంబరకు శ్రీ గణపతిగా
మార్తాండ్ కు ఖండోబాగా - గణూకు సత్యదేవునిగా
నరసింహస్వామిగ జోషికి - దరిశన మిచ్చిన శ్రీ సాయి ||షిరిడి||
రేయీ పగలూ నీ ధ్యానం -నిత్యం నీ లీలా పఠనం
భక్తితో చేయండి ధ్యానం - లభించును ముక్తికి మార్గం
పదకొండూ నీ వచనాలు - బాబా మాకవి వేదాలు
శరణని వచ్చిన భక్తులను - కరుణించి నీవు బ్రోచితివి ||షిరిడి||
అందరిలోన నీరూపం - నీ మహిమ అతిశక్తిమయం
ఓ సాయి మేము మూఢులము - ఒసగు మయా నీవు జ్ఞనమును
సృష్టికి నీవేనయ మూలం - సాయి మేము సేవకులం
సాయి నామము తలచెదము - నిత్యము సాయిని కొలిచెదము ||షిరిడి||
భక్తి భావన తెలుసుకొని - సాయిని మదిలో నిలుపుకొని
చిత్తముతో సాయీ ధ్యానం - చెయ్యండి ప్రతినిత్యం
బాబా కాల్చిన ధుని ఊది - నివారించును అది వ్యాధి
సమాధి నుండి శ్రీ సాయి - భక్తులను కాపాడేవోయి ||షిరిడి||
మన ప్రశ్నలకు జవాబులు - తెలుపును సాయి చరితములు
వినండి లేక చదవండి - సాయి సత్యము చూడండి
సత్సంగమును చేయండి - సాయి స్వప్నము పొందండి
భేద భావమును మానండి - సాయీ మన సద్గురువండి ||షిరిడి||
వందనమయ్యా పరమేశా - ఆపద్బాంధవ సాయీశా
మా పాపములు కడతేర్చు - మామది కోరిక నెరవేర్చు
కరుణా మూర్తీ ఓ సాయి - కరుణతో మము దరిచేర్చోయి
మా మనస్సే నీ మందిరము - మా పలుకులే నీకు నైవేద్యం ||షిరిడి||

శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహారాజ్ కి జై
ఓం శాంతిః శాంతిః శాంతిః
************************************************************************************************

# శ్రీ సాయిబాబా గారి 11 వచనాలు

(1 ) ఎవరైతే శిరిడికి వస్తారో వారి కష్టాలు కడతేరును !
(2 ) ఎవరైతే నా సమాధిని దర్శించుతారో వారి కోరికలు నెరవేరును !

(3 ) ఎవరైతే నా పై దృడ విశ్వాసం ఉంచుతారో వారిని నేను ఎల్లప్పుడు కాపాడుతాను !
(4 ) నేను నా శరీరాన్ని వదిలి వెళ్ళినా భక్తుల కొరకు పరుగెత్తి వస్తాను !
(5 ) నేను నిత్య జీవిని సత్య దేవున్ని!
(6 ) దేవుడు ఒక్కడే సర్వ మతాలు సమానమే !
(7 ) నన్ను నమ్మిన వారి విశ్వాసాన్ని వమ్ము కానివ్వను !
(8 ) నన్ను ఏ రూపంలో పూజిస్తారో వారికీ నేను ఆ రూపంలో దర్శనమిస్తాను !
(9 ) నా శరణుకు వచ్చి ఖాలిగా వెళ్లిన వారిని చూపండి ?
(10 ) నాలో లీనమైన ప్రతీ భక్తునికి నేను ఋణపడి ఉంటాను !
(11 ) నన్ను నమ్మిన వారెవైన ఎన్నటికి చెడిపోరు!

# శ్రీ సాయీశ్వరా

సాయీశ్వరా ! షిరిడీశ్వరా
ప్రతీశ్వరా ! షిరిడి ప్రతీశ్వరా
సాయి సాయి సాయి సాయీశ్వరా
ప్రతీశ్వరా ! షిరిడి ప్రతీశ్వరా

భక్త ఆధీనా పరమేశ్వరా
అవతారపురుష పురుషోత్తమ
పావనచరిత పరమాత్ముడా
మంగళరూపా మహిమాన్వితా

మనసార వేడెద మన్నించరా
శాంతి స్వరూప సాయిశ్వరా
ప్రేమావతారా ప్రతీశ్వరా
యోగ సాధనాకరా యోగీశ్వరా.

---

## సాయీశ శరణం

సాయిశా శరణం ! శరణు సాయిశ
పత్రీశ శరణం ! శరణు పత్రీశ
బూటిశ శరణం !శరణు బూటీశ

షిరిడీశ  శరణం ! శరణు  షిరిడీశ
రాజాది రాజా! శరణు  సాయిశ
ఓ యోగి రాజా ! శరణు  సాయిశ
దత్తాంశ జాతా ! శరణు  సాయిశ
ఆనంద రూప ! శరణు  సాయిశ
సచ్చిదానంద ! శరణు  సాయిశ
సద్గురు మూర్తీ ! శరణు  సాయిశ
పరమ పవిత్ర ! శరణు  సాయిశ
పావనా చరిత్ర ! శరణు  సాయిశ
జ్యోతి స్వరూపా ! శరణు  సాయిశ
మాయా  నిర్మల ! శరణు  సాయిశ
అయోనిజవాస !  శరణు  సాయిశ
బ్రహ్మాండ  నాయక !శరణు  సాయిశ
సచ్చరిత  వాసా ! శరణు  సాయిశ
సకల కళామయ ! శరణు  సాయిశ
అనాధ రక్షక ! శరణు  సాయిశ
ఆపద్బాంధవ ! శరణు  సాయిశ
శ్రీ సాయి నాధా ! శరణు  సాయిశ
శ్రీ  పత్రినాధ ! శరణు  సాయిశ
శ్రీ బూటినాధా ! శరణు  సాయిశ
శ్రీ షిరిడీనాధా ! శరణు  సాయిశ
అవతార  పురుషా ! శరణు  సాయిశ
త్రిలోక  పూజిత ! శరణు  సాయిశ
సర్వమతసార ! శరణు  సాయిశ
శరణు శరణమయా ! శరణు  సాయిశ

---

# మేలుకొలుపు

ఓం  శ్రీ సాయి బాబా  ! శ్రిత  పారిజాతా
పరమ  పావన  శ్రీ  సచ్చరిత్రా
మేలుకోవయ్య  శ్రీ  షిరిడీ వాసా
మేలుకో ! మమ్మేలుకో ! ఏలుకోవయ్య  శ్రీ  సాయిబాబా
మందారమకరంద  మనోభిరామా
సమస్త  కళ్యాణ  గుణాభిరామా
సర్వమతసార  శ్రీ సాయిబాబా
మేలుకో ! మమ్మేలుకో ! ఏలుకోవయ్య శ్రీ  షిరిడీ వాసా

అయోనిజవాసా శ్రీ అవతారపురుషా
వేదాంత వేద్య శ్రీ పత్రివాసా
మధురాతి మధుర శ్రీ మందగమనా
తెల్లవార వచ్చే మేలుకో ! మమ్మేలుకో ! ఏలుకోవయ్య శ్రీ బూటి వాసా
భక్తులందు నిన్ను కోలు వచ్చినారు
సకల గణములు నినుచేర వేచినారు
మేలుకో ! మమ్మేలుకో ! ఏలుకోవయ్య శ్రీ సాయిబాబా
కోడి కూసెను పక్షిరాగాలు తీసే
లేగదూడలు లేచి గంతులు వేచే
యక్ష , కిన్నర గందర్వులోచ్చినారు
మేలుకో ! మమ్మేలుకో ! ఏలుకోవయ్య శ్రీ దత్తరూపా
తూర్పునభానుడుయించే తేజమలరా
తొలికిరణాలు నినుచూడా ఏ గిసిపడెను
కనులు విప్పుము ఒకసారి కాంతిరూపా
మేలుకో ! మమ్మేలుకో ! ఏలుకోవయ్య శ్రీ సాయిబాబా

---

## శ్రీ సాయి హారతి

మంగళంబిదే ! సాయినాధా నీకు మంగళంబిదే
అఖిలాండకోటి ! బ్రహ్మాండా రూపా
షిరిడీ లోన వున్న! సాయినాధ నీకూ || మంగళం ||
దీనజనులపాలి ! దీన బాంధవనుచూ
ఆర్తితోడ పిలిచా ! ఆదరించరావా || మంగళం ||
సద్గురుమూర్తి ! మహారాజ నీకు || మంగళం ||
ఆఖిలాండవాస ! మంగళంబిదే
బ్రహ్మాండరూప ! మంగళంబిదే
ఓ యోగిరాజా ! మంగళంబిదే
సచ్చితానంద ! మంగళంబిదే
శాంతి స్వరూప ! మంగళంబిదే
సద్గురుమూర్తి ! మంగళంబిదే
మహారాజనీకు ! మంగళంబిదే

---

## శ్రీ సాయి హారతి

సర్వస్య షిరిడీశుని నామ సంకీర్తన
సాయిశా షిరిడీ సాయిశా
సర్వస్య పర్తిశుని నామ సంకీర్తన

పర్తీశ షిరిడీ సాయిశా
నాగఃబియంటారు బాలసాయంటారు
సాయిశా షిరిడీ సాయిశా
దత్తసాయంటారు పర్తిసాయంటారు
సాయిశా షిరిడీ సాయిశా
సత్యసాయంటారు సావ సాయంటారు
సాయిశా షిరిడీ సాయిశా
అన్ని దిశలలోనా హారతులు అందేవు
సాయిశా షిరిడీ సాయిశా
ఓంకార రూపుడా శ్రీకార రూపుడా
సాయిశా షిరిడీ సాయిశా

---

## హరే సాయి హరే సాయి

హరే రామా హరే రామ రామ రామ హరే హరే
హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే
హరే సాయి హరే సాయి సాయి సాయి హరేహరే
హరే దత్త హరే దత్త దత్త దత్త హరే హరే

---

## అంతా సాయిమయం

అంతా సాయిమయం ఈ జగమంతా
సాయిమయం అంతా సాయి మయం
సాయి సాయి నీ వేడుము మనసా .....మనసా ....ఆ ...ఆ ...(2 )
సాయి పదములూ వీడకు మనసా
సాయే మనకు మార్గము మనసా ||అంతా||
ఏ రుయ్యులో నున్నా సాయిని గనుమా
ఏ పేరుతో నున్న సాయిని గనుమా
ఏ చోట ఎందున్న సాయిని గనుమా
కనుపాపలా నిన్నూ కాయును మనసా ||అంతా||
సత్యములో నున్నా సాయినీ చూడూ
ధర్మములో నున్న సాయినీ చూడూ
సహనంలో నున్న సాయినీ గాంచీ
శాంతి సాధనంతో సాయిని గనుమా ...|| అంతా ||
ప్రేమే ప్రేమకు మార్గము మనసా
ప్రేమే భక్తికి మార్గము మనసా

ప్రేమే శక్తి  ప్రేమే సంపదా
ఈ జగమంతా  ప్రేమ మయంరా .....||అంతా||
**********************************************************************************************